నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

సోమవారం 27 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 27, 2023 | RANGAREDDY | పేజీలు PAGES : 12

## రేవంత్ మాటలు ఎవ్వరూ నమ్మరు

- మల్లయ్య, రైతు, ఫరూఖ్‌నగర్ మండలం



ఎన్నికల్లో గెలిచేందుకే కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలిస్తున్నది. ఆ నాయకుల మాటలను ప్రజలు నమ్మరు. రైతుబంధుపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు చూస్తే.. వారు అధికారంలోకి వస్తే ప్రజల బతుకులు ఆగం అవుతాయి. అలాంటి పార్టీని ప్రజలు ఎన్నికల్లో ఓడించాలి. ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మూడోసారి కూడా గెలిపించుకోవాలి. నా ఓటు కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీకే.





చేవెళ్లలో ముస్తాబవుతున్న సభా వేదిక



# నేడు గులాబీ బాస్ రాక..

### చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు

### హాజరుకానున్న ముఖ్యమంత్రి కేసీఆర్

### ఏర్పాట్లు పూర్తి చేసిన పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు

రంగారెడ్డి, నవంబర్ 26(నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ అధినేత, ప్రగతి ప్రదాత సీఎం కేసీఆర్ సోమవారం రంగారెడ్డి జిల్లాకు రానున్నారు. షాద్‌నగర్, చేవెళ్లలలో నిర్వహించే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని ప్రసంగిస్తారు. ఉదయం 11.45 గంటలకు షాద్‌నగర్‌లో జరిగే బహిరంగ సభకు హాజరై, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో చేవెళ్ల సభకు చేరుకుని మాట్లాడుతారు. చేవెళ్లలోని ఫరా కాలేజ్ గ్రౌండ్‌లో, షాద్‌నగర్‌లోని జడ్చర్లకు వెళ్లే మార్గంలో ఉన్న చెన్న రాములు మైదానంలో సభలను నిర్వహిస్తున్నారు. సీఎం రాకను పురస్కరించుకొని ఆయా నియోజకవర్గాల అభ్యర్థులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలతో సభా ప్రాంగణాలు గులాబీమయంగా మారాయి. సభా ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, కాలె యాదయ్యలు పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించారు. ప్రజలు భారీగా తరలివచ్చి సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఖతం.. బై బై

### 'రైతుబంధు'పై మాట మార్చిన రేవంత్‌పై రైతుల ఆగ్రహం

కాంగ్రెస్‌పై రైతులకు ఉన్న అనుమానాలు ఎన్నికల ముందే పటాపంచలయ్యాయి. ఆ పార్టీవన్నీ బూటకపు హామీలేనని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తేటతెల్లమైంది. రైతు బంధును భూమి యజమాని, కౌలు రైతుల్లో ఎవరికో ఒకరికే ఇస్తామంటూ రేవంత్ ఎట్టకేలకు అన్నదాతలపై ఉన్న అక్కసును వెళ్లగక్కాడు. ఇదే జరిగితే కౌలు చిచ్చు రేగి ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో అశాంతి నెలకొనే ప్రమాదముందని, అంతేకాకుండా భూ యాజమాన్య హక్కులకే ఎసరు పెట్టినట్లవుతుందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. రైతులు, కౌలుదారుల మధ్య వివాదాలు సృష్టించేలా టీపీసీసీ అధ్యక్షుడు తీరు ఉన్నదని రైతాంగం భగ్గుమంటున్నది. రైతుబంధు వచ్చాక గాడిలో పడ్డ వ్యవసాయం కాంగ్రెస్ కారణంగా ఆగమయ్యే పరిస్థితి ఉన్నదని రైతు కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. సీఎం కేసీఆర్ భూ యజమానులకే సర్వహక్కులు కల్పించి పెట్టుబడి అందిస్తున్నారన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే ఏటా రూ.16వేల సాయం అందిస్తామంటున్న కేసీఆర్‌పై తమకు పూర్తిగా విశ్వాసమున్నదని, ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతామని అన్నదాతలు స్పష్టం చేస్తున్నారు.

-రంగారెడ్డి, నవంబర్ 26(నమస్తే తెలంగాణ)

- కౌలు రైతుకు ఇస్తే.. భూ యజమానికి ఇవ్వలేమని వ్యాఖ్య
- ఎన్నికలకు ముందే చేతులెత్తేసిన కాంగ్రెస్
- కౌలు కాలమ్‌తో భూ యజమానులకు అన్యాయం చేసేందుకు కుట్ర
- కాంగ్రెస్ బూటకపు హామీలపై భగ్గుమంటున్న జిల్లా రైతాంగం
- రూ.16వేలు ఇస్తామన్న కేసీఆర్ ప్రకటనపై విశ్వాసం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

5




భూముల పడావు.. వలసలే గతి

రైతుల బతుకులను ఆగం చేసేందుకే కాంగ్రెసోళ్ల ప్లాన్

కర్షక వ్యతిరేక కాంగ్రెస్‌కు ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

మరోసారి బీఆర్ఎస్ పాలనే రావాలి.. నిరంతరకరెంట్ కొనసాగాలంటున్న అన్నదాతలు

# 3 గంటల కరెంట్‌తో ఎవుసం సాగదు

కాంగ్రెస్ నేతల మాటలు తమను కష్టాల్లోకి నెట్టేలా ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ పార్టీ విధానాలతో పాతరోజులు వచ్చి మళ్లీ 'అన్నమో రామ చంద్రా' అంటూ వలసలు పోయే దుస్థితి వచ్చేలా ఉందని అభిప్రాయపడుతున్నారు. 3 గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్లతో ఎవుసం సాగదని, నీళ్లు పారక భూములన్నీ పడావు పడుతాయని చెబుతున్నారు. సీఎం కేసీఆర్ రైతులకు సరిపడా సాగు నీరు, పెట్టుబడి, నిరంతరం కరెంట్ అందిస్తుండడంతో జిల్లాలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. వేరే ప్రాంతాలకు వలసలు వెళ్లినవారు సైతం తిరిగొచ్చి వ్యవసాయం చేసుకుంటూ సంతోషంగా బతుకుతున్నారు. అలాంటిది కాంగ్రెస్‌కు అధికారమిచ్చి మళ్లీ కరువు కాటకాలను తెచ్చుకోలేమని రైతులు అప్పటి భయానక పరిస్థితులను గుర్తు చేసుకుంటున్నారు. రైతుల బతుకులను ఆగం చేసే కాంగ్రెస్ తమకు వద్దని, అన్నదాతల అభ్యున్నతికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కే తమ మద్దతంటూ పేర్కొంటున్నారు. మరోసారి సీఎం కేసీఆర్ పాలనే రావాలి.. నిరంతర కరెంట్ సరఫరా కొనసాగాలంటూ రైతులు నినదిస్తున్నారు. -రంగారెడ్డి, నవంబర్ 26(నమస్తే తెలంగాణ)

అవినీతికి ఆజ్యం పోసేలా కాంగ్రెస్ ప్రకటనలు

భూములను కాజేసేందుకే కుట్రలు

రైతుకు పథకాలు అందాలంటే ధరణి ఉండాల్సిందే..

అన్నదాతలను ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెస్‌కు చుక్కలు చూపిస్తామంటున్న రైతులు

సెంటర్ స్ప్రెడ్‌లో..

# 'ధరణి'ని తీసేస్తే ఆగమే

### కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మబోమంటున్న కర్షకులు

